క్లుప్తంగా

జీజీహెచ్‌లో భద్రతా చర్యల ఏర్పాట్లపై పరిశీలన

నెహ్రూసెంటర్: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో భద్రత చర్యల్లో భాగంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించినట్లు మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. జీజీహెచ్‌లోని వైద్య విభాగాల్లో తీసుకోవాల్సిన భద్రత చర్యలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్‌రెడ్డి ఆసుపత్రిలో పని చేస్తున్న డ్యూటీ డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడి వైద్యులు, సిబ్బందిని అలర్ట్ చేశారు. కార్యక్రమంలో ఎస్సైలు ప్రశాంత్, అశోక్, మౌనిక, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలపాలిట వరం సీఎంఆర్‌ఎఫ్



మహబూబాబాద్ రూరల్: సీఎంఆర్‌ఎఫ్ పథకం పేదలపాలిట గొప్పవరమని ఎంపీ పోరిక బలరాంనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో 105 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.40,50,500 విలువైన చెక్కులను ఎంపీ బలరాంనాయక్ బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వంశీనాయక్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్.రియాజ్ అన్సారీ, గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

ఎంపీకి వినతి

మహబూబాబాద్ రూరల్: గిరిజన ఆశ్రమ పాఠశాలు, హాస్టల్లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీ బలరాంనాయక్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శిగా కుమ్మరికుంట్ల నాగన్న




నెహ్రూసెంటర్: ఆల్ హమాలీ సంఘం జిల్లా కార్యదర్శిగా పట్టణానికి చెందిన కుమ్మరికుంట్ల నాగన్న ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన సంఘం మహాసభలో ఎన్నిక నిర్వహించినట్లు నాగన్న తెలిపారు.

సమ్మె విరమణ

నెహ్రూసెంటర్: విద్యుత్ కాంట్రాక్టర్లకు రేట్లు పెంపు, బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ కాంట్రాక్టర్లు 8 రోజులుగా సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ డైరెక్టర్ మధుసూదన్ విద్యుత్ కాంట్రాక్టర్లతో చర్చలు జరుపగా సమ్మెను విరమిస్తున్నట్లు కాంట్రాక్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బందు సైదులు తెలిపారు. నవంబర్ 30 వరకు రేట్లు పెంపు చేసేలా చర్యలు తీసుకునేలా అధికారులు హామీ ఇచ్చారన్నారు. విద్యుత్‌శాఖ అధికారుల చర్చలతో సమ్మెను విరమించి నేటి నుంచి యథావిధిగా కాంట్రాక్టర్లు విద్యుత్ పనులు చేపడుతున్నామని సైదులు తెలిపారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థిని



మరిపెడ: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు మరిపెడ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన ఎస్‌కే అఫ్రిన్ ఎంపికైనట్లు హెచ్‌ఎం, ఉపాధ్యాయుడు రామ్మోహన్ తెలిపారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాజకుమారి ఉపాధ్యాయం బృందం, గ్రామస్తులు అభినందించారు.

డాక్టర్ దంపతులపై దాడి

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ వైద్యురాలి దంపతులపై దాడిచేసి గాయపరచిన ప్రభుత్వ వైద్యుడితోపాటుగా మరో ముగ్గురిపై బాధిత వైద్యురాలు దంపతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి బుధవారం తెలిపారు. కేసు వివరాలను సీఐ మహేందర్ రెడ్డి వెల్లడించారు. మహబూబాబాద్ పట్టణంలోని కంకరబోర్డు కాలనీలో గల ఎస్వీ టవర్స్ లో నివాసం ఉండే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యురాలికి ఈ నెల 22వ తేదీన ఉదయం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యుడు రవీందర్ ఫోన్ చేశాడు. ఈ క్రమంలో వైద్యుడు రవీందర్ మీ ఇంట్లో ఎవరెవరు ఉన్నారని వైద్యురాలిని అడుగగా ఆమె తన భర్త మాత్రమే ఉన్నట్లు చెప్పారు. వెంటనే వైద్యుడు రవీందర్‌తోపాటు ధనుంజయ్, ప్రశాంత్, అరుణ వచ్చి నేరపూరితంగా వైద్యురాలి ఇంట్లోకి చొరబడి తలుపు తాళం వేసి ఆమె భర్తను తిట్టి బెదిరించారు. దుర్భాషలాడి, తన భర్తను బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత వైద్యురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైద్యుడు రవీందర్, ఆయన వెంట వచ్చిన ధనుంజయ్, ప్రశాంత్, అరుణపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్

- యాచకులకు నిలయంగా ప్రాంగణం
- జిల్లా కేంద్రం నుంచి గార్లకు బస్సు సర్వీసు నడపాలని కోరుతున్న ప్రజలు



నిరుపయోగంగా ఉన్న గార్ల బస్టాండ్

గార్ల: మండల కేంద్రమైన గార్లలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారడంతో బిచ్చగాళ్లకు నిలయంగా మారింది. జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ ఆర్టీసీ డిపో నుంచి నేటి వరకు మండల కేంద్రమైన గార్లకు ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయకపోవడంతో జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలకు పనుల కోసం గార్ల మండల ప్రజలు వెళ్లాలంటే ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. ప్రయాణికుల సౌకర్యార్థం గార్ల రైల్వేస్టేషన్ సమీపంలో 21 సంవత్సరాల క్రితం సుమారు రూ.7లక్షల వ్యయంతో ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించారు. ఈబస్టాండ్ నిర్వహణపై ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బస్టాండ్‌లో కంట్రోలింగ్ పాయింట్ కూడా ఏర్పాటు చేయలేదు. కేవలం 2బస్సులు మాత్రమే బస్టాండ్‌కు వచ్చి వెళ్తుంటాయి. మిగిలిన బస్సులన్నీ బస్టాండ్‌కు రాకుండానే స్థానిక నెహ్రూసెంటర్ నుంచి వెళ్లిపోతున్నాయి. దీంతో బస్టాండ్‌కు ప్రయాణికులు రాకపోవడంతో బస్టాండ్ బిచ్చగాళ్లకు నిలయంగా మారింది. గార్ల నుంచి ఖమ్మం డిపో బస్సులు ఇల్లెందు, పోచారం, డోర్నకల్ మీదుగా ఖమ్మంకు రోజుకు 10ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. రెండు బస్సులు మినహా అన్ని బస్సులు బస్టాండ్‌కు వెళ్లకుండా గార్ల నెహ్రూసెంటర్ నుంచి వెనక్కు మళ్లుతున్నాయి. దీంతో ప్రయాణికులకు పాట్లు తప్పడంలేదు. నెహ్రూసెంటర్‌లో ఎండల్లో, వానల్లో బస్సుల కోసం వేచి ఉంటూ ప్రయాణికులు నానా అగచాట్లు పడుతున్నారు. బస్టాండ్ నిర్మించి 21ఏళ్లు గడుస్తున్నా దీనికి ఆలనపాలన లేకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. బస్టాండ్‌లో నిర్మించిన మూత్రశాలలు, మరుగుదొడ్లు చెత్తచెదారంతో నిండి నిరుపయోగంగా మారాయి. రైల్వేస్టేషన్ ఎదురుగా బస్టాండ్ నిర్మించడంతో రైలు దిగి వేరే గ్రామాలకు వెళ్లేందుకు ఈ బస్టాండ్‌లో వేచి ఉంటారు. బస్సులు మాత్రం బస్టాండ్‌కు రాకుండా నెహ్రూసెంటర్ నుంచి వెళ్లిపోవడంతో, వేరే గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్‌లో కంట్రోలింగ్ పాయింట్‌ను ఏర్పాటు చేసి గార్ల మీదుగా తిరిగే అన్ని ఆర్టీసీ బస్సులు విధిగా బస్టాండ్‌కు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా మహబూబాబాద్ డిపో నుండి గార్ల మండలంకు ఆర్టీసీ బస్సులు నడపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మండలానికి బస్సులు నడపాలి



బస్టాండ్ లోనికి అన్ని బస్సులు వచ్చి వెళ్లాలి. రైల్వేస్టేషన్ ఎదురుగా బస్టాండ్ ఉంది గనుక రైలు దిగిన ప్రయాణికులు వేరే గ్రామాలకు వెళ్లాలంటే సౌకర్యంగా ఉంటుంది. మండల ప్రజల సౌకర్యార్థం మహబూబాబాద్ డిపో నుంచి గార్ల మండలానికి బస్సులు నడపాలి.

- ఈశ్వర్‌లింగం, గార్ల

సేవా భావాన్ని పెంపొందించడమే లక్ష్యం



తొర్రూరు రూరల్: విద్యార్థులతో మాట్లాడుతున్న నారాయణ

తొర్రూరు రూరల్: విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యమని కాకతీయ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక శిబిరం కొనసాగింది. ముఖ్య అతిథిగా హాజరైన కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ విద్యార్థుల శ్రమదానం, ఇతర సేవా కార్యక్రమాలను పరిశీలించి అభినందించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ బరిగెల నారాయణతో కలిసి ఆయన మాట్లాడారు. సామాజిక సేవకు ప్రతిరూపం ఎన్‌ఎస్‌ఎస్ అని, ప్రత్యేక శిబిరాల నిర్వహణకు కేంద్రం కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ.61లక్షలు కేటాయించిందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆంజనేయులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.

గూడూరు: విద్యార్థులకు చదువుతోపాటు సమాజ సేవ, క్రమ శిక్షణను అలవాటు చేయడమే జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) లక్ష్యమని ప్రిన్సిపాల్ పరశురాములు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జాతీయ ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవాన్ని ప్రోగ్రామ్ ఆఫీసర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అరవింద్, రమేష్, మహేందర్ పాల్గొన్నారు.

గార్ల: గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల రవీందర్, చాంప్ల, ప్రసాదరావు, సోమన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లిలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలు ఎన్‌ఎస్‌ఎస్ శిక్షణ శిబిరంలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమలో కళాశాల ప్రిన్సిపాల్ పాక్కుల సదానందం, స్వాతి, సాహితీ శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్ మంగపతిరావు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



నర్సింహులపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

నర్సింహులపేట: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అనంతరం వేముల విజయపాల్‌రెడ్డి, ధర్మారపు రాములు, గాడుదుల సోమలింగం, బానోతు జ్యోతి, మేక సుధాకర్‌రెడ్డి, ఉంగురాల సమ్మయ్య, నంధానాచార్యులు ప్రమాణస్వీకారం చేశారు. వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌బాబు, ఆలయ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి, నాయకులు జినుకల రమేష్, కడుదుల రామకృష్ణ, అలువాల శ్రీనివాస్, వెన్నం రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

దంతాలపల్లి: రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. మండలంలోని నిదానపురం గ్రామంలో రూ.12లక్ష్యల వ్యయంతో మంజూరైనా అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బట్టునాయక్, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, నాయకులు నెమ్మది యాకయ్య, కొమ్మినేని సతీష్, రవీందర్, గురుపాల్ రెడ్డి, సాదు లింగారెడ్డి, నవీన్‌రెడ్డి, డీటీ శ్రీలత, ఆర్‌ఐ రాజు, ఎంపీడీఓ అప్సర్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో విద్యుత్ సిబ్బంది ఫోన్ నంబర్లు

దోర్నకల్: విద్యుత్ సరఫరాలో అంతరాయం, విద్యుత్ ప్రమాదాలు, ఇతర సమస్యలు ఎదురైన సమయంలో విద్యుత్ సిబ్బందిని సంప్రదించాల్సిన నంబర్లను విద్యుత్ అధికారులు అందుబాటులో ఉంచారు. విద్యుత్ శాఖ ఏడీఈ(కురవి) 8712481663, ఏఈ(డోర్నకల్) 8712481604, సబ్ ఇంజనీర్ 8712481605, లైన్ ఇన్‌స్పెక్టర్(పెరుమాండ్లసంకీస) 8712481600, లైన్‌ఇన్‌స్పెక్టర్(మన్నెగూడెం) 8106890444, అసిస్టెంట్ లైన్‌మెన్(డోర్నకల్) 8985788872, అసిస్టెంట్ లైన్‌మెన్, బంజర(8074148943), అసిస్టెంట్ లైన్‌మెన్ ఉయ్యాలవాడ(9502323071), అసిస్టెంట్ లైన్‌మెన్, గొల్లచర్ల(6281556342), అసిస్టెంట్ లైన్‌మెన్, వెన్నారం(9704097500), జూనియర్ లైన్‌మెన్, మెరుమాండ్ల సంకీస (9989530272), జూనియర్ లైన్‌మెన్, తొడేళ్లగూడెం(8074638474), డోర్నకల్ సబ్‌స్టేషన్ (8712481595), గొల్లచర్ల (8712481596), మన్నెగూడెం (8712481597), పెరుమాండ్ల సంకీస సబ్‌స్టేషన్(8712481598).

విజయవంతమైన విలీన సభ



అభివాదం చేస్తున్న నాయకులు

బయ్యారం: మండల కేంద్రంలో బుధవారం జరిగిన రెండు విప్లవ సంస్థలు సీపీఐ (ఎంఎల్) న్యూడెమాక్రసీ, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రటిక్ రెవెల్యూషనరీ (ఎన్‌డీఆర్) విలీన సభ విజయవంతం అయింది. సభకు ముందు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, ఎన్‌డీఆర్ రాష్ట సెంటర్ నాయకుడు అనంతరరెడ్డి మాట్లాడారు. అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థను కూలదోయడానికి చంద్రపుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాటాల వెలుగులో పనిచేయడానికి రెండు విలువ సంస్థలు సుదీర్ఘంగా చర్చించుకుని విలీనమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఊక్లా, మల్లేష్, మదార్, రామకోటి, శ్రీనివాస్, రాంసింగ్, పొమ్మయ్య, పాపారావు, రాంచంద్రు, భాస్కర్‌రెడ్డి, బండపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు: పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపర్ వైజర్ కోడి మంజుల అన్నారు. మండలంలోని గుండెంగ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ బోడ విజయ, వినోద ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసోత్సవంలో భాగంగా పౌష్టికాహారం ప్రాముఖ్యను వివరించారు.

పిచ్చిమొక్కల తొలగింపు

గంగారం: గంగారం- ఇల్లెంద, గంగారం- కొత్తగూడ ప్రధాన రహదారి మలుపు వద్ద పిచ్చి మొక్కలను ఎస్సై రవి కుమార్, కోదండరామాలయం ట్రస్ట్ చైర్మన్ సైపా సురేష్ ఆధ్వర్యంలో బుధవారం తొలగించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, జగ్గారావు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం



మాట్లాడుతున్న అజయ్‌సారథిరెడ్డి

నెహ్రూసెంటర్: కార్మిక హక్కులను, చట్టాలను కాలరాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై పోరాటాలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.అజయ్‌సారథిరెడ్డి, రేషపల్లి నవీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వీరభవన్‌లో సంఘం జిల్లా కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికుల శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారన్నారు. కార్మికులంతా ఏకమై పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంద శంకర్, వంకాయలపాటి జక్కరయ్య, వెలుగు శ్రావణ్, సారిక శ్రీను, స్వామి, చిర్ర లక్ష్మీనర్సమ్మ పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్‌గా పదవీ విరమణ పొందిన చిర్ర లక్ష్మీ నర్సమ్మను ఘనంగా సన్మానించారు.

ముగిసిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు



మొదటి బహుమతి అందుకున్న జట్టు

నెల్లికుదురు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న 44వ జూనియర్ బాలబాలికల రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయని షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీహెచ్ అయిలయ్య తెలిపారు. పోటీల్లో బాలికల జట్టు మొదటి బహుమతి జోగులాంబ గద్వాల, రెండో బహుమతి యాదాద్రి భువనగిరి, మూడో బహుమతి సిద్దిపేట జిల్లాలు కైవసం చేసుకున్నాయన్నారు. బాలుర జట్టులో మొదటి బహుమతి సంగారెడ్డి, రెండో బహుమతి యాదాద్రి భువనగిరి, మూడో బహుమతి సిద్దిపేట జిల్లాలు దక్కించుకున్నట్లు తెలిపారు. విజేతలకు ఫెడరేషన్ ఆఫ్ ఇండయా సెక్రెటరీ జనరల్‌శ్రీ జిత్రాజ్ తోమర్, రాష్ట అధ్యక్షుడు మంగళంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలం, కవిత, అయిలయ్యలు ట్రోఫీలతో పాటు మెడల్స్, సర్టిఫికెట్లను అందించారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



చిన్నగూడూరు: పూజలు చేస్తున్న మాలధారులు



గార్ల: కోలాటం ఆడుతున్న మహిళలు



గూడూరులో..



కేసముద్రం: శాకాంబరి అలంకరణలో దుర్గామాత

దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా బుధవారం అమ్మవారు అన్నపూర్ణా దేవిగా పూజలు అందుకున్నారు. కొన్నిచోట్ల అమ్మవారు శాకాంబరి అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు.

- సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్త సమాచారం

ప్యాసింజర్ రైలు పునరుద్ధరణకు కృషి

దోర్నకల్: కాజీపేట-విజయవాడ మధ్య నడిచే ప్యాసింజర్ రైలు(337-338) పునరుద్ధరణకు కృషి చేస్తున్నట్లు డీఆర్‌యూసీసీ సభ్యుడు జె.లచ్చిరామ్ నాయక్ తెలిపారు. రైలును పునరుద్ధరించాలని, తిరుపతి వెళ్లే పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలుకు డోర్నకల్‌లో హాల్టింగ్ కల్పించాలని కోరుతూ సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటా..

పెద్దవంగర: బీఆర్‌ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని, ఎవరూ అధైర్యపడొద్దని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన కమ్మగాని అశోక్ కుంటలో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న దయాకర్‌రావు మృతదేహాన్ని బుధవారం సందర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కురవి: మండలంలోని కొత్తూరు(జీ), బంచరాయి తండా, పెద్దతండాలకు చెందిన లబ్ధిదారులకు బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో దయ్యాల శ్రీధర్‌గౌడ్, బట్టు ఉప్పలయ్య, విజయ్ నాయక్ పాల్గొన్నారు.

ముక్కు పుడక బహూకరణ

మరిపెడ: దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని స్థానిక శ్రీభ్రమరాంభమల్లికార్జున సమేత శివాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికి స్థానికుడు తాడూరు రమేష్, సరస్వతి దంపతులు ముక్కు పుడక బహూకరించారు.

వీధి దీపాల ఏర్పాటుకు విరాళాలు



మరిపెడ రూరల్: మండలంలోని గిరిపురం గ్రామస్తులు సోమ శ్రీనివాస్ రూ.10 వేలు, వల్లెపు లింగయ్య రూ.10వేలు, నారాయణ రూ.3వేలు దసరా పండుగ వేళలో వీధి దీపాల ఏర్పాటుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి సృజనరెడ్డికి అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

పరామర్శ..

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన గంజి కళావతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు బుధవారం ఎంపీ పోరిక బలరాంనాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పీసీసీ సభ్యులు గుగులోతు దస్రూనాయక్, మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, ఎదల్ల యాదవరెడ్డి, మేకల వీరన్నయాదవ్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో జీపీ మల్టీపర్పస్ వర్కర్ మృతి

మరిపెడ రూరల్: మరిపెడ మండలం మూలమత్రితండా గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ బానోతు శ్రీను (50) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఓ కుమార్తె ఉన్నారు.

బతుకమ్మ ఘాట్ ప్రారంభం

గార్ల: మండలంలోని సీతంపేట గ్రామ సమీపంలో పెద్దచెరువు వద్ద నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్‌ను దాత ఊరుగొండ శ్రీనివాసరావు, విజయశ్రీ దంపతులు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, పర్చూరి సాయిబాబు, గోదాల వెంకట్‌రెడ్డి, ఊరుగొండ నరసింహరావు, బుడిగ మురళి, మాలోత్ బిక్కు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మహబూబాబాద్ రూరల్: మహమ్మద్ ప్రవక్త బోధనలపై పట్టణంలోని మహబూబియా మసీదు ప్రాంగణంలో ఈనెల 30వ తేదీన సభ జరుగనుందని జమాతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. బోధనల సభ కరపత్రాను మత పెద్దలు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అబ్దుల్ సత్తార్, హాఫిజ్ అబ్దుల్ హమీద్, మహమ్మద్ ఖలీల్, అసద్ అలీ ఖాన్, ఇబ్రహీంఅలీ, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేయండి

కొత్తగూడ: ఆదివాసీ గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ జోనల్ మేనేజర్ ఆది కర్మయోగి పథకం ప్రభారి ప్రదీప్‌కుమార్ సూచించారు. ఆదికర్మయోగి అభియాన్ శిక్షణ కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మీనారాయణ, వైద్యాధికారి మురళి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, మిషన్ భగీరథ ఏఈ నరేష్, హెచ్‌డబ్ల్యూఓ అనేష పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

నెల్లికుదురు: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎస్సై రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామం ఆఫీసర్ అనిల్, లక్ష్మారెడ్డి, ఆకుతోట సతీష్, సతీష్, బాబురావు, శ్రీను పాల్గొన్నారు.

ఐక్యతను చాటాలి

గూడూరు: మానుకోటలో జరిగే ఆత్మగౌరవ సభలో లంబాడీలు ఐక్యతను చాటాలని ఎల్‌జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రాజ్‌కుమార్ జాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు ఆయన మాట్లాడారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీ, అత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు హరినాయక్, వాంకుడోతు గోపినాథ్, రాజ్‌కుమార్, మంగీలాల్ పాల్గొన్నారు.

సకాలంలో ఇందిరమ్మ బిల్లు చెల్లింపు

మరిపెడ రూరల్: ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే ప్రతి లబ్ధిదారుడికి సకాలంలో బిల్లు చెల్లింపు జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి అన్నారు. మండలంలోని భూక్య తండాలో ధారావత్ నాగమణి అనే లబ్ధిదారురాలి ఇందిరమ్మ ఇల్లు తప్పుడు లొకేషన్ కారణంగా బేస్‌మెంట్ వద్ద నిర్మాణం ఆగిపోయింది. విషయం తెలుసుకున్న రఘువీరారెడ్డి సమస్యను పరిష్కరించి ఇంటి బేస్‌మెంట్ ఫొటో అప్‌లోడ్ చేయించారు. కార్యక్రమంలో గుగులోతు రవి, సాయి భీకునాయక్, రవినాయక్ పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలను పూడ్చాలి

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని జాతీయ రహదారిపై ఏర్పడిని గుంతలను పూడ్చాలని కోరుతూ సీపీఎం నాయకులు బానాల రాజన్న రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వరంగల్ రోడ్డు వైపు సుమారు కిలోమీటరు మేర రోడ్డుపై గుంతలు ఏర్పడి తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో సోమన్న, తాటికొండ అనంతచారి, కటకం శ్రీనివాస్, నాందారపు రమేష్, గౌసుద్దీన్, యాదగిరి పాల్గొన్నారు.

కీర్తి పురస్కారం అందజేత

పెద్దవంగర: సామాజిక గీతాలతో ప్రజలను అలరించిన గిద్దె రామనర్సయ్య కీర్తిపురస్కారం లభించింది. జిల్లా పెద్దవంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన రామనర్సయ్య గత రెండు దశాబ్దాలుగా గాయకుడిగా సేవలు అందిస్తున్నారు. బుధవారం సురవరం విశ్వ విద్యాలయ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ వెలుదండ నిత్యానందరావు, విశిష్ట అతిథి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొపెసర్ భూపతిరావు చేతుల మీదుగా కీర్తి పురస్కారం అందజేసి, సత్కరించారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

నెహ్రూసెంటర్: దేశంలో పెరిగిపోతున్న కులోన్మాదం, మతోన్మాదం ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మండల వెంకన్న పిలుపునిచ్చారు. సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి లింగన్న, శ్రీధర్, దేవేందర్, పాపయ్య, కృష్ణవేణి, రజిత పాల్గొన్నారు.

కుల వ్యవస్థను అంతం చేస్తేనే సమాజాభివృద్ధి

తొర్రూరు: కుల వ్యవస్థను అంతం చేస్తేనే సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 152 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ముంజంపల్లి వీరన్న, జక్కుల యాకయ్య, చింతా నవీన్, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.